# పతిత

'పతిత' అంటే అర్థం ఏమిటో? జీవితంలో పతనమై పోయిన వాళ్ళంతా పతిత లనేనా అర్థం? ఈ అర్థం ఒక్క ఆడదాన్నిగూర్చే లోకం ఎందు కంటుందో అంతుబట్టదు స్త్రీ—సర్వాంతర్యామి. స్త్రీ లేనిదే ప్రపంచం లేదు. అటువంటి మహత్తర వ్యక్తిని గురించి నీచమైన నిందారోపణ కూడా చేయడంలో ప్రజ ఎంత ముందడుగు వేస్తుందో ఒక్కోమారు ఎంత ఆలోచించినా అవగాహన కాదు. ఆడది జన్మనిచ్చేందుకు ఎలా కారకురాలవుతుందో వినాశనానికికూడా అంతే కారకురాలవుతుంది. పురుషునికంటే ముందుగా—స్త్రీ స్త్రీని నిందిస్తుంది, ఆమెలోని తప్పును చూపుతుంది, లోకానికి చాటుతుంది. ఈ తరుణంలో పగ-కక్షలు కూడా సహకరిస్తాయి. పతివ్రతకూడా పతిత కాక పోయినా పతితగా లోకానికి చూపించి, నిరూపించేందుకు ప్రయత్నిస్తారు. ఇప్పుడు ఎవరు పతిత? శరీరకంగా తప్పుచేసిన ఆడదే పతిత? లేక తప్పుడు ప్రచారం చేసిన పతివ్రతలాంటి ఆడది పతితా?

పతితకు అర్థం తెలియక ఆలోచన తెగక ఆలోచించే వాళ్ళకు ఇరుగు పొరుగు ఎల్లాయమ్మలే అందిస్తుంటారు అర్థాన్ని కూడా—బాగా ఆలోచించి చూస్తే!

కొంతమంది జీవితాలను గురించి తీవ్రంగా ఆలోచించక తప్పుడు సత్యాన్ని ఆబద్ధంగా ప్రచారం చేస్తున్నారని తెలిసి నవుడు. ఆ విషయమే మళ్ళీ నాకు అడగాలనిపించింది మా వంటావిడ సుబ్బాయమ్మగారిని;

"ఏం అఘాయిత్యం చేసిందండీ మీ ప్రక్కవాటాలోకి క్రొత్తగా కాపురానికొచ్చిన పంతులమ్మ?" అని అడిగాను.

ఇటువంటి విషయాలంటే ఆసక్తి వుండదు నాకు. ఆవిషయం సుబ్బాయమ్మగారికి బాగా తెలుసు. నేనూ, నా పిల్లలు, మా వారు—ఈ గొడవలే తప్ప మరో ప్రసక్తికి తావివ్వనని తెలిసి కూడా కుతూహలాన్ని దాచుకోలేక సుబ్బాయమ్మగారు అడిగారని నేను సమాధాన మివ్వనని తెలుసు. రెండు మూడుసార్లు ఫెయిలయ్యింది నేను మాట్లాడలేక పోయేసరికి. నా జవాబులాంటి ప్రశ్నకు దాదాపు యాభై ఏళ్ళున్న ఆమెలో ఉత్సాహం కలిపెట్టాను.

ఒక్కసారి తలమీద ముసుగు మరింత ముందుకు లాక్కుంది. దీపారాధనకోసం చేస్తున్న వత్తులు మరింత వేగంతో చేయ నారంభించింది. అలాటి విషయాలు చెప్పే పుడు యిలాంటి వారు ఎందుకంత ఉత్సాహ పడిపోతారో అర్థం కాదు ఒక్కోమారు.

"ఆఁ.... ఏముందీ? ఈ రోజా ప్రేమ వ్యవహారం మామూలే కనండీ! దొరికాడు కదాని ఎవడినో ప్రేమించిందట. పెళ్ళి పూసెత్తినపుడల్లా రేపూ మాపు వాయిదా లెయ్యటం మొదలెట్టాడట. తీరాకడుపొచ్చే

అయిపులేకుండా పుడాయించాట్ట. ఆ పాపిష్టి వాడు" మెటికలు విరుస్తూ అంది సుబ్బాయమ్మగారు.

ప్రతి ఆడదానికి జరిగేది ఒకే రక మయిన అన్యాయమే! ఆ పంతులమ్మను దులుపుతూ కూడా స్త్రీ జహజత్వాన్ని మరచిపోలేదు సుబ్బాయమ్మగారు మోసం చేశాడదే మెటికలు విరిచింది. ప్రతిస్త్రీ ఆ విషయం తెలుసుకుంటే ఇక 'పతిత' అనే మాట ఈ ప్రపంచంలోనే వుండదు. కాని ఆలా అనటం మానవ సహజం!

# అంటే ఎవరూ

సరికి తీయించుకోమన్నాట్ట. నేనాఘాతకపు పనులు చెయ్యనని కాళ్ళా వేళ్ళా పడిం దట...."

"మరి ఆవిడకు పెద్ద దిక్కులేరా?" ఆడదాన్ని జీవిత మంతేగదాని ఆలోచిస్తూ అడిగాను.

"లేకేం! తగుసినమ్మని కూతుర్ని వూరిమీద వదిలి పెట్టిందాతల్లి. నీకా పని చేయటం యిష్టంలేకపోతె నానెయ్యిప్పుడు మాత్రం పెళ్ళి చేసుకోనా. కొన్ని కారణాలవల్ల కొంత కాలం ఆగాల్సి వుంటుం దని' చెప్పి. తీరా నెలలు నిండగానే

"లబోదిబోమని తల్లి ఎంత మొత్తు కున్నా చేసేదిలేక ఈ వూరొచ్చేశారు" ఏదో బరువంతా దిగి పోయినట్లుగా అందామె.

"పాపం!" అన్నాను.

వెంటనే చివ్వున లేచింది సుబ్బాయమ్మ గారు "పాపం అంటా రేమిటి. డీ నాన్ని చూస్తే మీకు మతిపోతుంది. మొక్కై పుస్తే పూసలేదు సరికదా దాని పువ్వులు దాని షోకు అబ్బో చెప్పనలవికాదు.' నెత్తి

ఆర్. మాధవీలత

మీది ముసుగు మరింత ముందుకు లాక్కొని తిరిగి మొదలు పెట్టింది. "మా కోడల ముందు కదిలేస్తే దానమ్మ అంతా చెప్పి ఏడ్చిందట. దీని నోరూరుకోదు కదండీ-నోట్లో నువ్వు గింజ దాగని మన సత్యం మా వాడితో అంతా పూస గుచ్చినట్లు చెప్పిందట 'ఓహో అదా సంగతి' 'పతిత' అన్నాట్ట. ఆ విషయం మళ్ళీ అక్కడికి మోసేసింది. దాంతో ప్రారంభమయింది రభస. నేను పతితనా అంటూ ఒంటికాలిమీద లేచిందా సుకుమారి బుద్ధి గడ్డి తిని అన్నాం మహాతల్లీ. తప్పు తప్పు అంటూ రెండు లెంపలూ వేసుకొని యిట్లో కొచ్చేశాం. "అని కొంచం ఆగి," మా వాడన్నట్లు ఆ సుకుమారి పతిత కాక పత్తిత్తనవ్వటండీ'. అంది మెల్లిగా. ఆమె మాటలకు నాకు నవ్వాలో ఏడావాలో అర్థంకాలేదు. ఒకళ్ళ ననటం ఎందుకు? రెండు అని పించుకోవటం ఎందుకు? ఎవరి బ్రతుకులు వారివి ఆయినా ఆ అమ్మాయి మనసులో ఎన్ని సుడి గుండాలున్నాయో? నిందలు వేస్తారేకాని అసలు బాధను గ్రహించి ఓదార్చదేమిటీ ప్రపంచం?

సుబ్బాయమ్మగారు నెత్తి మీది ముసుగు మరోమారు ముందుకు లాక్కొనే ప్రయత్నంలో వుంది. మరో నిందారోపణకథ మొదలు పెట్టబోతుందన్నమాట. అది నేను వినే స్థితిలో లేను. 'సుబ్బాయమ్మ గారూ! స్కూలు నుంచి పిల్లలు వచ్చే వేళ అయింది. టిఫినూ, కాఫీ తయారు చెయ్యాలి" అంటూ లేచాను.

నా మాటలతో ఆమె కాన్సన్ట్రేషన్ అంతా పాడయిపోయిందని విసుక్కుంటూ వంట గదిలోకి వెళ్ళి పోయింది. యాభయ్యో పడిలో వుండి కూడా ఈ విషయాలు చెప్పడమంటే ఆమెకు ఎంత సరదా! వీళ్ళ విషయమే యిలా వుంటే యిక యవ్వనంలో వున్న వారి సంగతేమిటీ! 'యవ్వనం' అనగానే పదేళ్ళ నాటి విషయం జ్ఞప్తికి వచ్చింది. పదేళ్ళు అంటే నర్స్ రోస్ నా మనోఫలకం మీద అలా గేమెదుస్తుందామె. రోస్ నిజంగా నలగని రోజా పుష్పం. ఆమె అసలు పేరు రోస్ మారరెట్. మంచి మనసు, వయసు, అందం వున్న రోస్‌ని చెడి పోయింది. పలిత, కులట, అని రకరకాల నామ కరణాలు చేసింది ప్రపంచం. వాటికి అర్థాలు ఆమె విషయంలో ఏవి సరైనవి కావు. కానీ వాటిని ఆమె భరించక తప్పలేదు. ప్రపంచాన్ని ఎదిరించలేక ఆమె నిందను మొయ్యలేదు తెలివిలేక అమాయకురాలిలా నిందను మొయ్యలేదు. కానీ, తన సర్వస్వం అని భ్రమించిన తన భర్తే తనను మోసం చేశాడు. అందుకే ప్రపంచం అలా అంటున్నా న్యాయం కోసం నిందనలను భరించింది. 'పతిత' అని ఆమెను అంటూంటే ఆ రోజుల్లో నాకు అర్థం కాలేదు.

వైద్యం కోసం కొంతకాలం నేను ఆసుపత్రిలో వున్నాను. ఆ సమయంలోనే రోస్ పరిచయమయింది. డాక్టర్ల దగ్గరనుంచి స్టాఫ్ వరకు ఆమంటే ఎంతో సన్నిహితంగా చూసేవారు. మధ్యాహ్నం సమయాల్లో పసిపిల్లతో బాటు రోస్ కొడుకు ఆరేళ్ళ అబ్బాయి, ఆ అబ్బాయితో పాటు అతని కన్నా చిన్నపిల్లా భోజనం తెచ్చేవాళ్ళు. 'మమ్మీ... మమ్మీ' అంటూ ఎంతో ముద్దుగా వుండేవాళ్ళు. నర్సులు అందరూ మిస్. రోసీ అని పిలిచే వారు. ఈ వ్యత్యాస మేమిటో నాకు అర్థం కాలేదు.

(సశేషం)

# పతిత - అంటే ఎవరూ?

(గత సంచిక తరువాయి)

రోసీని గురించిన వివరాలు పూర్తిగా తెలుసుకోవాలన్న ఆతృత నాలో బయలుదేరింది మరుసటిరోజు ఆమెపిల్లలు వచ్చే సమయానికి నాలుగు పళ్ళు దగ్గ రుంచుకొని తయారుగా వున్నాను మామూలు ప్రకారం రోసీతో పిల్లలు కూడా నా గదిలోకి వచ్చారు. ఆమెను గురించి ఆరాతీయాలని వున్నా ఆప్యా యతతో పిల్లలకు పళ్ళు అందించాను.కానీ ఆశ్చర్యం! వాళ్ళు అవి తీసుకునేందుకు నిరాకరించారు ఒక కట్టుబాటుతో వారు పెరిగే విధానానికి నేను సిగ్గుపడ్డాను రోసీ నా బాధ గ్రహించింది. ఆమె వారికి నచ్చ జెప్పిన తర్వాత పళ్ళు తీసుకున్నారు పిల్లలు.

"మీ పిల్లలా?" మెల్లిగా మాటల్లోకి దింపాను—ఆతృతను చంపుకోలేక.

"అవునండీ వీడు మా సుపుత్రుడు రామశర్మ.ఇది నా ముద్దుల కూతురు గౌరి" అంది.

మిస్టరీ మీద మీద మిస్టరీ! అర్థంకాక కళ్ళు తేలేశాను ఉండబట్టలేక అడిగే శాను

"పిల్లలకు మంచి ట్రైనింగ్ ఇచ్చారు కానీ నా చొరవకు అన్యదా భావించ కోకండేం మీ రేమో క్రిస్టియన్స్‌లా వున్నారు మీ పిల్లలవేమో శర్మ. గౌరి అని పేర్లు పెట్టారు. మీ మతం ఒప్పు కుంటుందా?"

రోసీ చిరునవ్వు నవ్వింది. "మీ రూహించింది నిజమే వాళ్ళ నాన్నగారి పేరు గోపీనాథశర్మ వాళ్ళ తాతగారిపేరు కృష్ణశర్మ. వారిది శుద్ధ శ్రోత్రీక వైదిక కుటుంబం. మా వాడు మాంచి జీనియస్ అవుతాడులెండి." కొడుకు తలనిము రుతూ ఆనందంగా అంది రోసీ

వర్ణాంతర వివాహాలు చేసుకొన్న వారితో యింతచనువుగా మాట్లాడటం ఇదే తొలిసారి! వాళ్ళను గురించిన వూహాలు నాలో ఎప్పుడూ ఒకమూల దాగివున్నాయి. వాళ్ళు ఎలా వుంటారు? ఎలా సంసార జీవితం గడుపుతారు?జీవితాంతం సఖ్యంగా సంతోషంగా వుంటారా? చివరి దశలో విడిపోరా? ఇత్యాదులు.

రోసీ భర్తను గురించి పేరు ఊరు దగ్గరనుంచి తాత ముత్తాతల వరకు వివ రాలు అడిగాను.

ఆమె విసుక్కోకుండా జవాబు చెప్పింది తనది అనంతపూరు. భర్తది

ఆర్. మాధవీలత

ఏలూరు. ఆయన డాక్టరు. స్వంత ప్రాక్టీస్ పెట్టాలని వున్నారు. ఇంటి పేరు పిల్లలమర్రివారు.

రోసీ మాటలకు విస్తుపోయాను. "మాదీ ఏలూరే! చూశారా? గోపీనాథ్ కూడా ఎప్పుడూ ఈ విషయం చెప్పలేదు. మీ పెళ్ళయి ఎంత కాలమయిందీ?" అన్నాను.

ఏదో ఎవరికీ తెలియని రహస్యాన్ని నేను బయటకు లాగుతున్నట్లు బాధపడింది రోసీ. "మా పెండ్లి ...ఆడే ఏడేళ్ళవుతోంది. మా బాబుకు ఆరో ఏడు. పాపకు అయిదు...." అతికష్టం మీద చెప్పి పిల్లలతో వెళ్ళిపోయింది. అంత బాధలో కూడా నమ్రత. అతిశాంతం ఆమె మాటల్లో స్పష్టి కృతమైనాయి.

ఆమె వెళ్ళిపోయిన తర్వాత నాలో రకరకాల ఆలోచనలు బయలుదేరాయి. గోపీనాథ్ తండ్రి కృష్ణ శర్మగారు పరమ నిష్ఠాగరిష్టుడు. అటువంటి వారు తనకొడుకు క్రిష్టియన్ అమ్మాయిని ప్రేమించాడనీ. వారి ప్రేమకు సమాధి కట్టకూడదనీ, రెండో కంటికి తెలియకుండా వారిద్దరికీ వివాహంచేసి. వారి మనసులను ఒకటి చేశాడంటే ఆయన ఎంత గొప్పవారూ? అంత బాంధవుడు కూడా కొడుకుకోసం తన నిష్టను వదులుకున్నారంటే ఎంత గొప్పవారూ! ఎంత పూజ్యనీయులూ!!

రెండు రోజుల తర్వాత నన్ను చూచేందుకు వచ్చిన మా అమ్మతో యిదె మాట అన్నాను. రెండు రోజులనుంచి కొంచం దూరదూరంగా తప్పుకు తిరుగుతున్న రోసీని చూసి.

ఏదో కొత్తవార్త వింటున్నట్లు రోసీని నన్నూ ఆశ్చర్యంగా చూసింది మా అమ్మగారు. ఆమెదదోరకం మనస్తత్వం. ఉన్నది వున్నట్లు కుండ బ్రద్దలుకొట్టి చెపుతుంది.

"ఏమిటే పిచ్చిదానా. ఆ అమ్మాయి చెప్పే గోపీనాథ్ ఎవరో. మన గోపీకి పెండ్లయి నెలేగా అయిందీ! నీకూ కార్డు పంపారే! రాజమండ్రి దగ్గర ఎవరో అగ్రహారీకుల అమ్మాయిని చేసుకున్నాడు. యాభై వేల కట్నం యిచ్చారు. ఆస్పత్రి కూడా కట్టించి యిస్తారట. వాళ్ళకా అమ్మాయి ఒక్కగానొక్క కూతురు. ఏడెనిమిది లక్షల ఆస్థి వుంది. ఆదంతా మన గోపీకే వస్తుంది. చాలా అదృష్టవంతుడు. ఆ అమ్మాయి చెప్పేది ఏ గోపీనాథ్ విషయమో?! అయినా మన గోపీ ఎంత బుద్ధిమంతుడు. ఇటువంటి పని చేస్తాడా?" ఎంతో ఆనందంగా గోపీని అభినందించిందామె.

తన భర్తను గురించి గొప్పగా చెబుతున్నప్పుడు రోసీ ముఖంలో ఆనందం, గర్వం తొంగిచూశాయి. కానీ ఆమెలో జీవంలేదు. మా సంభాషణ మాన్పడి వింటున్నదల్లా వున్నట్లుండి పిచ్చిదానిలా వెక్కి వెక్కి ఏడవటం ప్రారంభించింది. నేనెంత ఓదార్చినా వినలేదు. "ఇదెలా

సంభవమండీ! నా గోపీ నాకు అన్యాయం చెయ్యడండీ! కావి. ఇప్పటికి వారు ఊరు వెళ్ళి మూణ్ణెల్లు అయింది. ఇన్ని రోజులు ఎప్పుడూ నన్ను వదలి వుండ లేదు. డిస్పెన్సరీ ఓపెన్ చెయ్యడంలో పడి హడావుడిగా వుండి ఉత్తరం రాయ లేదనుకున్నా. కానీ యింతఅన్యాయమా? నా జీవితం ఏం కావాలండీ! పిల్లల భవిష్యత్తు ఏమౌతుందో ఒక్కసారి ఆలోచించండీ'' ఒక్కటే ఏడుపు.

నేను ఏం చెప్పాలో అర్థంకాక సాటి స్త్రీ చెప్పగలిగిన పాత మాటలు నాలుగు చెప్పి ఓదార్చాను.

''నిజంగా ఆయన నాకుఅంతద్రోహం చేస్తాడంటారా?'' నమ్మలేకపోతుందిరోసీ. గోపీని గురించి అంత గట్టి నమ్మకం వుందామెకు.

''నేను చెప్పేది నిజమేనమ్మా....'' రోసీ బాధచూసి మా అమ్మకూడా కరిగిపోయింది. ఆమె కళ్ళు నీటికుండలవుతున్నాయి. ఇక్కడ కులం కాదు. సాటి స్త్రీ మానసిక ఘోష!

రోసీ ఒక్కక్షణం అక్కడ నిలుచోలేకపోయింది.

నాకు రాత్రంతా నిద్రపట్టలేదు. నా అనారోగ్యానికి నేను ఎక్కువ ఆలోచించకూడదు. టెంపరేచర్ ఎక్కువయింది. నిద్రలో రోసీని కలవరించాను. మగతలో కూడా రోసీ, ఆమె పిల్లలే కనిపించారు. ఏదో దుష్టశక్తి వాళ్ళను ఆహుతి తీసుకోబోతున్నట్లు కల వచ్చింది. నాకు తెలియకుండానే ఏడవసాగాను.

అంత జ్వరంలోనూ 'రోసీ' కావాలన్నాను నాకు ఇంజక్షన్ యిచ్చేందుకు వచ్చిన మరో సిస్టర్‌తో. ఆవిడ సి. ఎల్. మీద ఊరు వెళ్ళిందని సమాధానం యిచ్చిందామె.

రెండురోజులవరకూ రోసీ రాలేదు. నాలో నీరసం ఎక్కువవుతూంది ఆమెను గురించి ఆలోచించి ఆలోచించి.

మూడోరోజు గుమ్మంలో నిలుచుని వున్న రోసీని చూచి గతుక్కుమన్నాను. రోజా పుష్పం వాడిపోయినట్లుంది. ఏడ్చి ఏడ్చి ముఖం బాగా వాచిపోయి వుంది. కాదు. బలమైన చేతులు ఆమె ముఖం మీద విలయతాండవం చేశాయి. వ్రేళ్ళ గుర్తులు బాగా కన్పిస్తున్నాయి. రెండు రోజుల్లో రోసీ అందం పూర్తిగా దెబ్బ తిన్నది. నల్లగా మాడిపోయిందామె శరీరం.

''అక్కయ్యగారూ!'' అంటూ వచ్చి నా కాళ్ళమీదపడి వెక్కి వెక్కి ఏడవసాగింది.

ఆమె వీపుమీద నల్లగా కమిలి వున్న వాతను చూచి అదిరిపడ్డాను. కొరడాదెబ్బ. జాకెట్ హుక్స్ విప్పి చూశాను. పాలరాతిమీద నల్లని త్రాచులా వుంది. మెల్లగా చెయ్యివేసి నిమిరాను. ''అమ్మా....'' అంటూ బాధగా మూల్గింది.

''అక్కయ్యగారూ! ఏనిమిదేండ్లు నా సర్వస్వాన్నీ అర్పించి పూజించిన నా దేవుడు నాకు ప్రసాదించిన ప్రతిఫలం'' అంది నా కాళ్ళను ఆమె కన్నీళ్ళతో తడుపుతూ.

(సశేషం)

# పతిత - అంటే ఎవరూ?

(గతసంచిక తరువాయి)

"ఏమయింది?" బాధగా అన్నాను.

"ఆయన మరో పెళ్ళి చేసుకున్నారు. అదేమని అడిగితే నన్ను నానాహింస పెట్టి కొట్టారు. ఇక నాకు దిక్కెవరు. నాజీవితం ఏమిటి? నా బిడ్డలకు తండ్రెవరని నలుగురూ అడిగితె ఏం చెప్పను? లోకం మాట అలా వుంచండి బుద్ధి తెల్సినప్పటి నుంచి తండ్రితో పెరిగిన నా బిడ్డలే రేపు మా నాన్న ఏరని అడిగితే ఏం చెప్పను? సంఘంలో నేను పతితనేనా. చెప్పండి ఇందిరమ్మగారు? నేను పతితనేనా? అఘాను లోకంలో ఎవరూ అయ్యో పాపం అని అనరు, అనకూడదు కూడా. ఒకనాడు ప్రేమ అనే వెర్రిలోపడి మగవాడిని అంత గుడ్డిగా నమ్మి, ఆరాధించి హద్దులు మీరి ప్రవర్తించినందుకు భగవంతుడు నాకు తగిన శిక్షే యిచ్చాడు.

కానీ ఎందుకైనా నా బిడ్డలకి తండ్రి తనేనని యీ గుడ్డి లోకానికి చెప్తే అదే నాకు చాలు. ఆ మాత్రం అదృష్టమన్నా నాకు భగవంతుడియ్యడా చెప్పండి? నేను అంత పాపం చేశానా? నేను అతనికేం అపకారం చేశానని నన్ను సర్వనాశనం చేశాడు? నన్ను పతితన్నాడే? అసలు పతిత అంటే సరైన అర్థం ఏమిటంటే? పతిత అంటే ఎవరండీ?

మానాన్ని ముడుపుగా పెట్టి వేరేగత్యంతరం లేక జీవనోపాధి వెళ్ళదీసేది పతితా? లేక ధనవ్యామోహంతో శ్రీమంతులని పూలరంగళ్ళుగా మార్చి ధనార్జన చేసేవాళ్ళు పతితలా? లేక కేవలం పడుపు వృత్తే జీవనంగా ఎంచి శరీరాన్ని లెఖలేని విటులకమ్మేవారు పతితలా? లేక జీవితంలో అన్ని హంగులూ వుంచి ఏదో అసంతృప్తితో పరపురుషు సంపర్కముండేవారు పతితలా? సొసైటీ లేడీలంటూ వన్నెల విసన కర్రల్లాగా అందిన చోటల్లా ఆనందించేవారు పతితలా?

"లేదు అభం శుభం తెలియని కన్నె వయసులో ప్రేమలోపడి మగవాడి మాయలకి ఎరై సర్వస్వాన్నీ ధారపోసి అతనిచే వంచింపబడి. మూడు పువ్వులూ ఆరు కాయలూ కాయవల్సిన జీవితాన్ని. కాలమంతా కన్నీటి ధారలకి ఆహుతి చేసిన మగువ పతితా చెప్పండి ప్లీజ్. చెప్పండి."

హుం ఏ పరిస్థితుల్లో ఆడది కాలుజారినా అధోగతే దాని జీవితం. ఎటువంటి పరిస్థితుల్లో ఆడది కాలుజారిందో ఆలోచించక పతిత అని ముద్రవేయడమే తప్ప జాలి తలవదీ గుడ్డిలోకం. లోకం నన్నేమన్నా నా బిడ్డలు అర్థం చేసుకుని నిండు హృదయంతో నన్ను అభిమానంతో ప్రేమిస్తే చాలండి నా కదే చాలండి." అంటూ

ఆర్. మాధవీలత




పదేళ్ళ నాడు ఆక్రోశించిన రోస్ ఆర్త నాదం జాలిగాధ మళ్ళీ జ్ఞాపక మొచ్చి చలించి పోయ్యాను.

ఆధునిక యుగంలో మనమెంత నాగరీకులమనుకున్నా తరచి చూస్తే విద్యావంతులై సంస్కారీకులై నాగరికులైన వారే సంఘంలో చాలావరకూ అవినీతి పరులై చీడపురుగుల్లావున్నారు. యౌవనాకర్షణలో పడి ప్రేమ అనే పదంవాడి నీతినియమాలను వర్జించి ఆ మూణ్ణాళ్ళ ముచ్చట తీరగానే, నమిలేసిన చెరుకు పిప్పిలా ఆ పదాన్ని విసిరేసి. పెద్దవారి ముందు నోరెత్తలేకో. ధనానికాసించో లక్షలూ వేలూ కట్నాలతో సలక్షణంగా పెళ్ళిచేసుకుని. ఘరానా మనుషులుగా సంఘంలో చలామణి అవుతున్నారు.

కానీ ఆ వంచించబడ్డ ఆడదో సంఘములో చీడపురుగ్గా చూడబడ్డమేకాక, 'పతిత' అనే బిరుదుతో పతనమవుతున్నది. మనవళ్లెత్తిన తాతయ్యలకూ కూడా చాటుమాటుగా వీళ్ళను వంచుకుందామనే ఆశ. స్త్రీని ఆటబొమ్మగా ఉపయోగించే మనుష్యుల్నే మనాలి: నిజంగా గోపీవరకే చూస్తే ఏమీ ఎరగని నివురుగప్పిన నిప్పులాగా ఎంతపని చేశాడు.

ఓ ఆడదాన్ని ఆకర్షించి కామాని

దాసుడై బిడ్డల్నికూడా కనీ, మళ్ళీ ఇటు తండ్రికి విధేయుడుగావుండి సంఘంలో పెద్దమనిషిగా చలామణై, ధనానికి, అంత స్తుకీ వ్యామోహపడి, నమ్మిన ఆడదాని జీవితాన్ని అధోగతిపాలు చేశాడే. జీవితంలో దేనికీ తక్కువలేకపోయినా, నమ్మినవాడిచేత వంచించబడి, ధైర్యంగా తనబిడ్డలకి తండ్రి ఫలానావాడని లోకానికి చెప్పలేక కించపడే రోసీ నిజంగా వేదనామూర్తియే.

చీ! గోపికి షట్టగతులంటయ్యా? రోసీ అన్నట్టు పురాణ యుగాల నుంచీ ఆధునిక యుగందాకా ఆడదే అన్నివిధాల అనర్థాలు అనుభవిస్తోంది. ఎటువంటి బల వత్తర పరిస్థితుల్లో కాలుజారి పతన మవుతుందో ఆలోచించక పదిమందీ పదిరకాలుగా చెప్పుకునేది విని 'పతిత' అనే బిరుదిచ్చి వెలేస్తోందీ వెర్రి లోకం. ఎంత నాగరీకం వచ్చినప్పటికీ మనిషి నైజం మారడం అంత సులభంకాదేమో నిజమే పతిత అంటే ఎవరు? ఇది చాలా క్లిష్టమైన ప్రశ్నే. అని ఎక్కడోలీనమైన నా మనసు తడిసి ముద్దలయిపోయి స్కూలునుంచొచ్చిన పిల్లల 'అమ్మా' అనే పిలుపుతో ఈ లోకంలో పడ్డా.

(సమాప్తం)


మహా మనశ్శక్తి

మీ కున్న మనశ్శక్తితోనూ, మీ స్పర్శశక్తితోనూ ఎలాంటి నొప్పయినా క్షణాల్లో తగ్గించవచ్చు. ఎలాంటి రోగమైనా నివారించవచ్చు. ఇదంతా ఒక్కరోజులో నేర్చుకోవచ్చు. ఇంకా ఎన్నో అద్భుతాలు చేయవచ్చు. వందలాది ఆశ్చర్యపోతున్నారు. మీరూ నేర్చుకోండి.

పోస్టేజితో వెల రు. 10-00 లు.

K. S. REDDY, M. A,
wonderlands, State Bank Road,
T E N A L I A.P. (S. India)